జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



శుక్రవారం | 5-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 445 పేజీలు: 4 వెల : రూ.7


## రిమ్స్‌లో.. నైట్ డ్యూటీలకు..
# మేల్‌నర్సులు రాంరాం

* ముఖ్యమైన వార్డుల్లోనూ మహిళా నర్సులకు డ్యూటీలు * చాలామంది రాత్రివిధుల నుంచి తప్పించుకుంటున్న మేల్‌నర్సులు * కొందరు వైద్యులు, నర్సింగ్ అధికారుల అండదండలే కారణం * రెండేళ్లుగా నైట్‌డ్యూటీ చేయని మేల్‌నర్స్ చంద్రమౌళి * ఇకనైనా డ్యూటీ రోస్టర్‌పై దృష్టి పెట్టాలంటున్న మహిళా నర్సులు




**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 4 (వార్త):** రిమ్స్‌లో మేల్ నర్సుల హవా కొనసాగుతుందన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యమైన వార్డుల్లో కొందరు మేల్ నర్సులు విధులకు రావడానికి ఇష్టపడడం లేదు. దీంతో మహిళా నర్సులపైనే భారం పడుతోంది. దీనిపై ఫిర్యాదు చేసినా నర్సింగ్ ఇన్‌చార్జీలు, ఆయా విభాగాల హెడ్‌లు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీంతో మహిళా నర్సులు ఎవరికీ చెప్పుకోలేక, ఫిర్యాదు చేసినా ఫలితం ఉండకపోవడంతో కష్టమైనా ఇబ్బందులు పడుతూనే విధులు నిర్వహిస్తున్నారు. వైద్యులు, ఆయా విభాగాధిపతులకు, నర్సింగ్ ఇన్‌చార్జీలకు.. కొందరు మేల్ నర్సులు చెంచాగిరి చేస్తుండడంతో వారికి నైట్ డ్యూటీ వేయడం లేదని మహిళా నర్సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రాంకోస్కోపీ వార్డులోనే విధులు నిర్వహిస్తున్న మేల్ నర్సు చంద్రమౌళి రెండేళ్లుగా నైట్‌డ్యూటీ చేయకుండా ఆర్డర్ వేయించుకున్నాడంటే ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇలా చాలామంది మేల్‌నర్సులు ఈవిధంగా నైట్ డ్యూటీలకు రాంరాం అంటున్నారు. దీనివల్ల మహిళా నర్సులపై ఒత్తిడి ఎక్కువవుతోంది. అయితే ఇవన్నీ నర్సింగ్ సూపరింటెండెంట్‌లకు తెలియకుండా జరుగుతుందా అనేది అందరిలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా రిమ్స్ సూపరింటెండెంట్ స్పందించి నర్సులందరికీ ఒకేలా విధులు నిర్వహించేలా పలువురు మహిళా నర్సులు కోరుతున్నారు. ఏం స్తారో చూడాలిమరి.



## మందుబాబుల వీరంగం

**హిరమండలం/ఎల్‌ఎన్‌పేట, సెప్టెంబర్4 (వార్త):** సుబలయి ఆర్‌ఆర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రయితే చాలు కొందరు మందుబాబులు పాఠశాల ఆవరణకు వచ్చి మద్యం తాగుతూ హల్‌చల్ చేస్తున్నారు. మద్యం సీసాలు, బిరియానీ ప్యాకెట్లు, గుట్కాలు, పాన్‌పరాగ్‌లు పాఠశాల ఆవరణలో పడేసి వెళ్లిపోతున్నారు. దీన్ని ఎవరైనా నిలదీస్తే వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ప్రతిరోజూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ ఖాళీ మద్యం బాటిళ్లను శుభ్రం చేసుకుంటున్నారు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు సాహు హిరమండలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొత్తూరు సీఐ సీహెచ్ ప్రసాదరావు గురువారం పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. ఆకతాయిలపై చర్యలకు గాను పోలీసు నిఘా పెడుతున్నట్టు సీఐ తెలిపారు.



## ముంపులోనే పంటపొలాలు

* అక్రమ రొయ్యల చెరువులే కారణం * పోర్టు రోడ్డు అడ్డం వల్ల పంట పొలాల్లోకి చేరిన వరదనీరు

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 4 (వార్త):** ఒక్క రోజు కురిసిన వర్షానికే చాలా గ్రామాల్లో వరిపంట వరదనీటిలో చిక్కుకుంది. కోటబొమ్మాళి, నందిగాం, పాతపట్నం, మెళియాపుట్టి, టెక్కలి, సారవకోట, జలుమూరు మండలాల నుండి వరదనీరు గరీబులగెడ్డ ఏనుగుల గెడ్డ, సందెమ్మ గెడ్డల ద్వారా సంతబొమ్మాళి మండలంలోని తంపరకు చేరి అక్కడ నుండి భావనపాడు వద్ద సముద్రంలో కలుస్తుంది. అయితే వరదనీటి ప్రవాహానికి తంపరలో అక్రమంగా కొల్లిపాడు, మేమవరం, ఆకాశలకవరం తదితర గ్రామాల్లో అక్రమ రొయ్యల చెరువులు ఏర్పడ్డాయి. దీంతో వరదనీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి వరదనీరు పంటపొలాల్లోకి చేరి పోతుంది. దీనికి తోడు మూలపేటలో నిర్మాణమవుతున్న మూలపేట పోర్టుకు తంపరలో వేసిన రహదారి నీటి ప్రవాహానికి అడ్డంగా ఉండటంతో వరదనీరు పంటపొలాలు ముంచెత్తింది. దీంతో కాకరాపల్లి, అంట్లవరం నగిరిపెంట, గొదలాం, కొల్లిపాడు, మరువాడ వడ్డితాండ్ర, మేఘవరం, పాతమేఘవరం, నందిపేట, లింగూడు, సున్నాపల్లి, ఆకాశలక్కువరంతో పాటు పలు గ్రామాల్లోని వరిపంట ముంపులోనే ఉంది. ఒక్క రోజు కురిసిన వర్గానికే ఇంత ముంపు సంభవించిందని తీవ్ర వర్షాలకు తమ పరిస్థితి ఏమిటని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమ రొయ్యల చెరువులను తొలగించడంతో పాటు పోర్టు రోడ్డు వద్ద నీటి ప్రవాహం దిగువకు వెళ్లేలా చూడాలని రైతులు కోరుతున్నారు. కాగా, పోర్టు వాహనాలు నిత్యం రాకపోకలు జరపడంతో పాలవానిపేట-మూలపేట రహదారి ధ్వంసమైందని, తక్షణం అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఎం.సున్నాపల్లి యువకులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు.

# భారీగా గంజాయి స్వాధీనం

* 42.5 కేజీలు పట్టివేత * రైలు మార్గం ద్వారా తరలింపు * పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 4 (వార్త):** జిల్లాలో వేర్వేరు ఘటనల్లో పోలీసులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఒక్కరోజే ఇచ్చాపురం, పలాస పోలీసులు పట్టుకున్న గంజాయి మొత్తం కలిపి 42.5 కిలోలు వరకూ ఉంటుంది. ఈ గంజాయి ఒడిశా నుంచి గుజరాత్, కేరళ తదితర ప్రాంతాలకు తరలిస్తుండగా కాశీబుగ్గ, ఇచ్చాపురం పోలీసులతో పాటు పలాస రైల్వే పోలీసులు పట్టుకున్నారు. ఈ గంజాయి ఎక్కువగా ఒడిశా నుంచి వస్తోంది. ఒడిశాకు చెందిన కొందరు వ్యక్తులు వీటిని రైళ్లలో తరలిస్తున్నారు. ఒడిశా నుంచి గుజరాత్‌కు అక్రమంగా తరలిస్తున్న 21 కిలోల గంజాయిని కవిటి పోలీసులు పట్టుకున్నట్టు సీఐ చిన్నంనాయుడు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించేందుకు కొందరు యువత ఈ గంజాయి తరలింపును అలవాటుగా చేసుకుని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అలాగే ఒడిశాకు చెందిన ముగ్గురు వ్యక్తులు కేరళ రాష్ట్రానికి 16.5 కిలోల గంజాయి తరలిస్తుండగా పలాస రైల్వేస్టేషన్ వద్ద పట్టుబడ్డారని కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు. అలాగే పలాస రైల్వే స్టేషన్ పరిసరాల్లో రైల్వే, ఆర్‌పీ ఎఫ్ పోలీసులు గురువారం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా బెహరా కామేశ్వరరావు అనే వ్యక్తి వద్ద ఐదు కిలోలు గంజాయిని పట్టుకున్నారు. ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి పలాసలో విక్రయించేందుకు కామేశ్వరరావు తరలిస్తున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. ఒడిశాకు చెందిన కొందరు గంజాయి సాగు చేస్తున్న వారు గుట్టుచప్పుడు కాకుండా యువత, మహిళల ద్వారా రైలు, ఇతరత్రా వాహనాల ద్వారా తరలిస్తున్నారు. ఎక్కువ నగదు ఆశ చూపి వారిని ఈ రొంపిలోకి దించుతున్నారు. పేదరికం, నిరుద్యోగం, చెడు వ్యసనాలకు బానిసైన వారు ఎక్కువగా ఈ రొంపిలోకి దిగి పోలీసులకు పట్టుబడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పోలీసులు ఎక్కడికక్కడ నిఘా పెట్టి తనిఖీలు చేస్తున్నప్పటికీ కొందరు ఈ వృత్తిని విడనాడకపోవడం గమనార్హం.



## బురద జల్లడం సరికాదు

**సరుబుజ్జిలి, సెప్టెంబరు 4(వార్త):** కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే కూన రవికుమార్, తమ పార్టీ నాయకులపైన బురద జట్టడమే పనిగా వైసీపీ నాయకులు పెట్టుకున్నారని టీడీపీ నేత యండ రామారావు ధ్వజమెత్తారు. గురువారం ఆయన సరుబుజ్జిలిలో విలేఖరులతో మాట్లాడారు. యూరియాను టీడీపీ నాయకులు దోచేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో యూరియా సరఫరా బాగుందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తెలుసుకుని మాట్లాడాలని హితవు సలికారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.



# ప్రతీ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ కావాలి



**మందస, సెప్టెంబరు 4(వార్త):** పంచ సూత్రాలు పాటిస్తున్న స్వయం సహాయక సంఘాలలో ప్రతీ మహిళా కూడా ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణాలు, పథకాలును సక్రమంగా వినియోగించుకుని తనతో పాటు కనీసం ఒకరిద్దరుకు పని కల్పించేస్థాయి ఎంటర్ ప్రెన్యూర్లుగా తయారు కావాలని వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు మహిళా సంఘాలను కోరారు. మందసలో ఏర్పాటు చేసిన గ్రామ సంఘం పాలక వర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలు చేపడుతున్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన పెట్టబడి కోసం ఎలాంటి నిధుల కొరత లేదని, గ్రామ సంఘం ద్వారా స్త్రీనిధి బ్యాంకు నుంచి పద్ధతి ప్రకారం కావలసిన పరపతి సౌకర్యం కల్పిస్తామన్నారు. షేడ్ నెట్ సౌకర్యంతో పండ్లు, పూల మొక్కల సాగు , మునగ మొదలగు ఔషధ గుణాలు గల మొక్కలు పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, షిప్, గోట్, డైరీ యూనిట్స్ మంజూరుతో పాటు కోరమెను చేపల పెంపకం యూనిట్ లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి ఉన్న వారందరికీ కావలసిన పెట్టబడితో పాటు సచివాలయ సిబ్బంది సమన్వయంతో కావలసిన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు, క్లస్టర్ కోఆర్డినేటర్ బాలకృష్ణ, వీఓఏ నాగమణి పాల్గొన్నారు.

# నానో యూరియా, డీఏపీలతో ఎన్నో ప్రయోజనాలు



**వీరఘట్టం, సెప్టెంబరు 4(వార్త):** నానో యూరియా ,డి ఏ పి లను ఉపయోగించడం వలన రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు.సౌజన్య అన్నారు గురువారం మండలంలోని విక్రమపురం గ్రామంలో నానో యూరియా, నానో డిఏపీల పై అవగాహన కల్పించిన సందర్భంగా మాట్లాడారు. వీటిని వాడటం వల్ల పంటలకు అందించే ఉపయోగాలను రైతులకు విపులంగా వివరించారు .యూరియాకి ప్రత్యమ్నయంగా నానో యూరియా వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వీటిని రైతులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు . వీటిలో నాలుగు మిల్లీ లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని ఆమె రైతులకు సూచించారు .ఈ కార్యక్రమంలో విక్రమపురం సర్పంచ్ మాచర్ల మహేష్ ప్రతినిధి ,మాజీ సర్పంచ్ మాచర్ల.వెంకటరమణ , మాజీ సర్పంచ్ మాచర్ల నందీశ్వర రావు , వి ఏ ఏ మిరియాల పద్మజ, కోరమండల కంపెనీ ప్రతినిధులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ కార్యకర్తలకే ఎరువులు

**-గతంలో లేని కొరత ఇప్పుడు ఎలా వచ్చింది**

**-రైతులకు తీవ్ర అన్యాయం**

**-నందిగాం మండల సర్వసభ్య సమావేశంలో ధ్వజమొత్తిన సభ్యులు**



**నందిగాం, సెప్టెంబరు 4(వార్త):** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో నందిగాం మండలంలో ఎరువుల పంపిణీ తీరు పట్ల సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నందిగాం మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ఎరువులను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తకే పంపిణీ చేయడం వల్ల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని కొంతమంది ఎరువులు బ్లాక్ మార్కెట్లోకి తరలించి అమ్ముకున్నారని ఆరోపించారు. దీనివల్ల మండలానికి చెందిన రైతులు టెక్కలి, నరసన్నపేట, పలాస ఒరిస్సా వెళ్లి ఒక్కో యూరియా బస్తా 500 నుంచి 600 రూపాయలు వరకు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఉయ్యాలపేట గ్రామానికి ఇప్పటివరకు ఒక్క బస్తా ఎరువు కూడా పంపిణీ చేయలేదని సర్పంచ్‌తో పాటు సభ్యులు వ్యవసాయ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజకవర్గం లోనే ఎరువులు పంపిణీ జరగకపోతే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా శివరాంపురం సర్పంచ్,వైఎస్ఆర్సీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. రైతులకు పంటల భీమా గతంలో ప్రభుత్వమే చెల్లించేదని ఇప్పుడు రైతులకు బీమా ప్రీమియం చెల్లించమని చెప్పడం ఎంతవరకు సమంజసమని సభ్యులు ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న ఐదేళ్లలో లేని ఎరువుల కొరత ఇప్పుడు ఎలా వచ్చిందని సభ్యులు ప్రశ్నించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా మారుమూల ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. మండల పరిషత్ నిధులతో నూతన మండల పరిషత్ కార్యాలయం భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. నందిగాం స్మశానాన్ని ఆక్రమించుకొని వరిసాగు చేస్తున్నారని తక్షణమే ఈ ఆక్రమణలు తొలగించాలని సభ్యులకు కోరారు. తెలుగుదేశం అధికారంలోనికి వచ్చిన నుంచి నేటి వరకు మండలంలో ఒక్క ఇల్లు బిల్లు చెల్లించలేదని నూతనంగా ఒక్కఇల్లు మంజూరు చేయలేదని పేదలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పలువురు సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, గ్రామాల్లో ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని సభ్యులు ఆరోపించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైస్ ఎంపీపీలు లక్ష్మీకాంతం, వసంత్ కుమార్, ఈఓఆర్డి రాజారావు, ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, వై.చక్రవర్తి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా



**వీరఘట్టం, సెప్టెంబరు 4(వార్త):** సైబర్ క్రైమ్, డ్రగ్స్, బ్లాక్ మేజిక్(చిల్లంగ్,చేతబడి) పై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు గురువారం ఆయన పాలకొండ సర్కిల్ కార్యాలయాన్ని, వీరఘట్టం పోలీస్ స్టేషన్‌ని సందర్శించారు. తొలుత పాలకొండ సర్కిల్ కార్యాలయంలో తనిఖీ నిర్వహించారు. సర్కిల్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధులు పట్ల సంతృప్తిని వ్యక్తిపరిచి, పలు ముఖ్యమైన గ్రేవ్ కేసులు రికార్డ్ ఫైల్ క్షుణ్ణంగా పరిశీలించి పెండిగ్లో ఉన్న ప్రతి కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వీరఘట్టం పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీస్ స్టేషన్ల లోని ఎస్ హెచ్ ఓ రైటర్, కంప్యూటర్, సిబ్బంది గదుల తోపాటు కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదులను, స్టేషన్ చుట్టుపక్కల పరిసరప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించినారు. పోలీస్ స్టేషన్ మ్యాప్‌ను పరిశీలించారు. రిసెప్షను కౌంటర్‌ను సందర్శించి, రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని కంప్యూటర్ లో పిటిషన్స్ ఎంటర్ చేస్తున్నారా, చేస్తే ఏ రోల్ లో ఎంటర్ చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ రిజిస్టరును పరిశీలించి, జనరల్ డైరీ, సెంట్రీ బుక్కు, బీటు బుక్కులు, డ్యూటీ రోస్టరు, విలేజ్ రోస్టరు, కేడి చెక్ రిజిస్టరు, క్రైం అబ్స్ట్రాక్ట్ , చార్టు, సిడి ఫైల్ను జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు. దర్యాప్తులో ఉన్న కేసుల సిడి ఫైల్ను పరిశీలించి, దర్యాప్తు జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషనులో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నది, వారు ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నది అడిగి తెలుసుకున్నారు.విధిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ప్రజలకు రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, మత్తుపదార్థాల వళ్ళ కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపైన, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైన కేసులు నమోదు చేయాలని,హిస్టరీ షీట్లును పరిశీలించి, చెడు నడత కలిగి, చురుకుగా ఉన్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశించారు.వీరఘట్టం పోలీస్ స్టేషన్ పరిధి మహిళా సంరక్షణ పోలీసు సిబ్బందితో ఎస్పీ మమేకమై, క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన విధులపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. మహిళా సంరక్షణ పోలీసు సిబ్బంది పాత్ర క్షేత్ర స్థాయిలో క్రియాశీలకం అన్నారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న నేరాలు, శాంతిభద్రతల సమస్యలు, నాటు సారా,గంజాయి వినియోగదారులు, విక్రయదారుల సమాచారాన్ని సేకరించి, సంబంధిత పోలీసు అధికారికి అందించాలన్నారు. అనంతరం పోలీసు స్టేషనులో పని చేస్తున్న పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై,సిబ్బందితో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానం కలిగి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో పాలకొండ డిఎస్పీ ఎం.రాంబాబు , పాలకొండ సర్కిల్ సిఐ చంద్రమౌళి, పాలకొండ ఎస్ఐ ప్రయోగమూర్తి, వీరఘట్టం ఎస్సై జి.కళాధర్, సీతంపేట ఎస్సై అమ్మనరావు,దోనుబై ఎస్సై మస్తాన్,సిసి సంతోష్ పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష

**కొత్తూరు, సెప్టెంబరు 4(వార్త):** కొత్తూరులోని ఆర్ఎస్కే కార్యాలయంలో అడిషనల్ డీపీఎం ధనుంజయరావు, డివిజన్ ఎంటీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ నెలలో చేపట్టవలసిన వ్యవసాయ కార్యక్రమాలపై సమగ్రంగా సిబ్బందికి మార్గదర్శనం చేశారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను పంట నమోదు చేయించాలని సూచించారు. వరిలో పురుగు–తెగుళ్ల నియంత్రణకు జిల్లేడు ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. రైతుల వద్ద నిల్వ ఉన్న కాషాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. అనంతరం ఎస్‌టుఎస్ కిట్లను కేడర్‌లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ ముసలయ్య, ఎంటీ చిన్నముడు, డీఎంఎంటీ వెంకటేశ్వరరావు, సురేష్, సీడీఐ ఈశ్వరరావు, శ్రావణి ఐదు మండలాల యూనిట్ ఇన్‌చార్జిలు, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి



**మందస, సెప్టెంబరు 4(వార్త):** కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కె.వేణుగోపాలరావు, సిబ్బంది డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. సర్వేపల్లి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బందిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులకు పలు ఆటలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, జి.భీమారావు, జి.జానకమ్మ, ఎం.లక్ష్మణరావు, ఎ.అప్పారావు, బి. పాపమ్మ, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, ఎస్.హారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనమిత్ర తక్షణం అమలు చేయాలి



**కొత్తూరు, సెప్టెంబరు 4(వార్త):** ఆటోడ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వాహనమిత్ర పథకం అమలు చేయాలని ఆటోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం కొత్తూరులో జరిగిన ఆటోడ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన ప్రభుత్వం, ఆటోడ్రైవర్లను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం రూ.25,000 ఆర్థిక సహాయం అందించే వాహనమిత్ర పథకంను తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బి.సురేష్, తవుడు, రామారావు, జమ్మయ్య, సంతు, నరేష్, శంకర్, ప్రసాద్, ఇల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురంలో గురు పూజోత్సవం

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 4(వార్త):** గురుపూజోత్సవ సందర్భంగా ధర్మపురం గ్రామస్తులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మపురం పాఠశాల ఉపాధ్యాయులకు సత్కరించి గురువుల గొప్పతనం గురించి వివరించారు. పూర్వ విద్యార్థి మధుసూదన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులను మెమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తులసి రెడ్డి, హేమ రాజు బోనమ్మాలి రెడ్డి, పిట్టా వాసుదేవులు, మహంతి, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నాటక అకాడమీ డైరెక్టర్‌గా దక్కత

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 4(వార్త):** ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్‌గా కేశుపురం పంచాయతీ నీలాపుపుట్టుగ కి చెందిన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దక్కత కామేశ్వరరావు ను నియమించారు. తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి, కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కి, రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చంనాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తి, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఘనంగా గురుపూజోత్సవం

**పలాస, సెప్టెంబరు 4(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువుల పట్ల కృతజ్ఞత వ్యక్తీకరించే సందర్భంగా గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భారత దేశం యొక్క మేధావి నేత, మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, "డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా ప్రారంభమైన జీవితం రాష్ట్రపతి పదవికి చేరడం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకం. ఆయన జీవిత ప్రస్థానం క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావానికి చిరుజల్లుగా నిలిచింది," అని పేర్కొన్నారు. "గురువులు మాకు విద్యాబుద్ధులు మాత్రమే కాదు, జీవనదిశను చూపే మార్గదర్శకులు కూడా. మా భావితరానికి మేము ఏం చేయాలి, ఏం చేయకూడదు అన్నది తేటతెల్లంగా వివరించే మార్గదర్శకులవారు," అని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి యొక్క గురువులకు ఆటలు ఆడించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఆమె విద్యారంగానికి చేసిన సేవలను అందరూ ప్రశంసించారు. విద్యార్థులు ఆ కళాశాల మిగిలిన ఉపాధ్యాయులుబృందానికి ఘనంగా సన్మానం చేశారు.

## మహిళకు పర్సు అందజేత



**మందస, సెప్టెంబరు 4(వార్త):** దేవుపురం గ్రామానికి చెందిన సిలగాపు యశోద మందసలో బస్సు దిగుతున్నప్పుడు చేతిలోని పర్స్ పోగొట్టుకుంది. అందులో రూ.12,500లు ఉన్నట్టు ఆమె తెలిపింది. బాధితురాలు మందస పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ హుటాహుటిన బస్సును ఫాలోఅప్ చేశారు. ఈ పర్స్ బస్సులోని వ్యక్తికి దొరకకగా.. ఆయన నిజాయితీగా వ్యహరించి ఎస్ఐ కృష్ణప్రసాద్ సమక్షంలో యశోదకు అందజేశారు. ఆమె మందస ఎస్ఐకు కృతజ్ఞతలు తెలిపారు.

## 21 కిలోల గంజాయితో ఇద్దరి అరెస్టు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 4(వార్త):** కవిటి మండలం కొజ్జిరియావద్ద 21.030 కిలోల గంజాయి తో ఇద్దరి ని కవిటి ఎస్ ఐ రవివర్మ అరెస్ట్ చేసినట్లు సి ఐ ఎం చిన్నం నాయుడు చెప్పారు. నిందితులలో ఒకరు మైనర్ కాగా జువైనెల్ కి తరలించినట్లు చెప్పారు. ఒడిశా గంజాం జిల్లా కి చెందిన సాగర్ బేహారా (19) మైనర్ బాలుడు తో కలిసి గంజాయి తీసుకుని వెళ్తుండగా పట్టుబడినట్లు చెప్పారు. సమీర్ సాహు అనే వ్యక్తి సూచన మేరకు సూరత్ స్పిన్నింగ్ మిల్లు లో పని చేస్తున్నపండి అలియాస్ దేవేంద్ర పండి కి ఇచ్చేందుకు బైక్ పై వెళ్తుండగా అదుపులోకి తీసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

## టేకు మొక్కల పంపిణీ

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 4(వార్త):** స్థానిక స్వర్ణ భారతి కళాశాల విద్యార్థులకు లోకసత్తా మరియు మాత ఆధ్వర్యంలో టేకు మొక్కలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాష్ కపిల ,( పిఎఫ్ఎల్ ప్రెసిడెంట్ అమెరికా) మాట్లాడుతూ గత ఐదు ఏళ్లుగా చేపడుతున్నామని అందులో భాగంగానే ఈ ఏడాది కూడా టేకు మొక్కలు పంపిణీ చేయలని నిశ్చయించుకున్నామని అందులో భాగంగానే టేకు మొక్కలు ను కళాశాల విద్యార్థులకు వెయ్యి మొక్కలని అందయించామని చెప్పారు. అనంతరం తేలుకుంచి గ్రామంలో రైతులకు మొక్కల్ని అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోకసత్తా జిల్లా నాయకులు పంచాదీ రాంబాబు, ఇచ్చాపురం నాయకులు జిల్లా నాయకులు దక్క త కృష్ణమూర్తి రెడ్డి , చాట్ల తులసీదాసు రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ నిధులపై గొడవ

**- పోలీస్‌స్టేషన్ ముందు నిరసన తెలిపిన ఓవర్గం**

**సంతబొమ్మాళి, సెప్టెంబరు 4(వార్త):** మూలపేట గ్రామానికి చెందిన చేపల కట్టు వేలంపాట ద్వారా ఇతర మార్గాల ద్వారా ప్రతి సంవత్సరం లక్షల రూపాయల నగదు గ్రామానికి వస్తుంది. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సర్పంచ్ జీరు బాబురావు ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన డబ్బులను 12 మంది కమిటీ సభ్యులను ఏర్పాటు చేసి వారి అకౌంట్లో 32 లక్షల రూపాయలను జమ చేశారు. అలాగే గ్రామానికి చెందిన మరో నలుగురు ఎకౌంట్లో 40 లక్షల రూపాయలను జమ చేశారు. గ్రామానికి సంబంధించి కార్యక్రమం జరిగిన కమిటీ వద్ద ఉన్న గ్రామ డబ్బులను ఖర్చు చేశారు. అయితే టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామానికి సంబంధించిన డబ్బులు మాకు ఇవ్వాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ జీరు భీమారావు అడిగారు. మీ హయాంలో మీ వద్దనున్న 60 లక్షల రూపాయలు ఏమయ్యావో చెప్పాలని, మీ వద్దనున్న డబ్బులు గ్రామానికి అప్పగిస్తే మా వద్ద నున్న డబ్బులు కూడా అప్పగిస్తానని సర్పంచ్ బాబురావు సమాధానం ఇచ్చారు. గ్రామంలో ఈ విషయం కొలిక్కి రాక రచ్చ కెక్కింది

అయితే ప్రస్తుతం టిడిపి నాయకులు అధికారాన్ని ఉపయోగించి టిడిపి నాయకులు పోలీసులు ద్వారా డబ్బులు రాబెట్టడానికి ప్రయత్నించి పలుమార్లు విఫలమయ్యారని సర్పంచ్ బాబురావు వర్గం ఆరోపిస్తున్నారు . దీంతో గురువారం టిడిపి నాయకుల ఒత్తిడితో రొయ్యల చెరువు వద్ద ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్త మంగి రామారావును పోలీస్ స్టేషన్ కు తీసుకొని రావడానికి నౌపడ ఎస్సై నారాయణస్వామి ప్రయత్నించారని, దీంతో ఏమి అన్యాయం చేశారని రామారావును పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళుతున్నారని సర్పంచ్ తమ్ముడు జీరు విశ్వనాథం ఎస్సైను ప్రశ్నించినట్లు తెలిపారు . నన్నే ప్రశ్నిస్తావా అంటూ విశ్వనాథంపై ఎస్ఐ నారాయణస్వామి దాడి చేశారని మీడియా ముందు ఆరోపించారు మంగి రామారావును పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్లిపోయారని సమాచారం గ్రామస్తులకు



తెలియడంతో మహిళలతో పాటు పోలీస్ స్టేషన్ వచ్చి నిరసన తెలపారు. ఏమి తప్పు చేశారని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారని గ్రామస్తులు ప్రశ్నించారు. మంగి రామారావును విడిచి పెట్టేంత వరకు వెళ్ళమంటూ పోలీస్ స్టేషన్ వద్ద గ్రామస్తులు పడి గాపులు కాశారు. విచారించి కొద్దిసేపట్లో విడిచిపెడతామని పోలీసులు చెప్పడంతో స్థానిక సర్పంచ్ జీరు బాబురావు తో పాటు గ్రామస్తులు వేను తిరిగారు. దీనిపై నౌపడ ఎస్సై నారాయణస్వామిని వివరణ కోరగా నేనెవరి పై దాడి చేయలేదని, ఆ గ్రామం వెళ్లి దాడి చేయాల్సిన అవసరం లేదని అన్నారు. మరోవైపు దాడి చేశారంటూ ఎస్ఐ నారాయణస్వామిపై బాధితులతో పాటు గ్రామస్తులు టెక్కలి డీఎస్పీకి ఫిర్యాదు చేయడానికి వారంతా టెక్కలి వెళ్లారు.

# రియల్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టించి మోసగించాడు



**పలాస, సెప్టెంబరు 4(వార్త):** భూముల కొనుగోలు, అమ్మకాలు వ్యాపారము కలిసి చేసిన తనను నట్టేట ముంచాడనీ విశ్రాంతి ఉద్యోగి వి. వెంకటరావు ఆరోపించారు. గురువారం కాశీబుగ్గ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూది కొండ దగ్గర్లో ఉంటున్న కె. భుజంగ రావు తనకు సుమారు 15 లక్షలు వరకు తనకు మోసము చేసి తనకు అన్యాయము చేసిన వ్యక్తి పై కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చానని, అలాగే పెద్దలకు ఫిర్యాదు చేశామని తెలిపారు.. ఆయన తనకు ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నాడని వెంకట రావు అవేదన వ్యక్తము చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో భాగస్వామి వి వెంకట్రావుకు స్థానిక సూది కొండ సమీపంలో ఉంటున్న కర్రి భుజంకరావు కుచ్చుటోపి పెట్టారని బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తూ కాశిబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పారు.ఈ మేరకు తన వద్దనున్న రాతపూర్వక ప్రతులను చూపించారు .మందస మండలం పొత్తంగి బుడారి సింగి లో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని 2019లో ఏడుగురు సభ్యులు భాగస్వాములు గా ఏర్పడి ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఇందుకుగాను సాన్నిత్యముతో నమ్మించి మోసగించారని ఆరోపించారు భుజంగరావు సుమారు 15 లక్షల రూపాయలు వెంకటరావుకి చెల్లించవలసి ఉన్నప్పటికీ గత ఆరు సంవత్సరాలుగా సొమ్ము చెల్లిస్తానని చెబుతూ తప్పించుకు తిరుగుతున్నాడని తాను అసలు వడ్డీతో సహా పాతిక లక్షల రూపాయలు పై ఇద్దరము చెల్లించవలసి ఉన్నందున భుజంగరావు నుంచి తగు వివరణ రాకపోతే కోర్టును ఆశ్రయిస్తానని వెంకట రావు చెప్పారు.

# చింతాడ చలపతిరావు సేవలు చిరస్మరణీయం

**-ఘనంగా ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ**

**-చలపతిరావు, ఉషారాణి దంపతులకు ఘన సన్మానం**

**మందస, సెప్టెంబరు 4(వార్త):** సుదీర్ఘకాలం పాటు మంచి ఉద్యోగిగా పని చేసిన చింతాడ చలపతిరావు ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పితాతొళి క్షేత్ర సహాయకునిగా చలపతిరావు పని చేశారు. ఎంతో మంచి ఉద్యోగిగా, ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్గా గుర్తింపు తెచ్చుకున్నారు. చలపతిరావుకు మందస పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం ఉద్యోగ విరమణ చేశారు. చిరు ఉద్యోగి అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిథులు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రాష్ట్రంలోనే చలపతిరావు ఫీల్డ్ అసిస్టెంట్గా ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగిగా చెబుతున్నారు. ఈ సందర్భంగా మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ వై.వెంకటరమణ మాట్లాడుతూ చలపతిరావు చేసిన సేవలను కొనియాడారు. ఎంతో కాలంగా ఫీల్డ్ అసిస్టెంట్గా ఆయన ఆదర్శ ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకున్నారని, ఆయనను మార్గదర్శిగా తీసుకోవాలన్నారు. పంచాయతీ అభివృద్ధి, వేతనదారులకు పని కల్పించడం, సామాజిక పనులను గుర్తించి పూర్తి చేయడంలో చలపతిరావు ముందుండేవారన్నారు.



అనంతరం చల పతిరావు, ఉషారాణి దంపతులను ఘనంగా సన్మా నించారు. జ్ఞాపికలను అందజేశారు. ఎఫ్ఏల సంఘం అధ్యక్షుడు ఎం. వల్లభరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం పరిపాలనాధి కారి బూరగాన రుషేశ్వరరావు, ఐసీడీఎస్ పీఓ పి.అరుణ, ఉపాధి హామీ పథకం ఏపీఓ బి.వి. హరి కృష్ణ, వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు, సీఓ, టీఏఎస్, ఎఫ్ఎఎస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వే టూ సక్సెస్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలు



**మందస, సెప్టెంబరు 3(వార్త):** వే టూ సక్సెస్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్టు సంస్థ వ్యవస్థాపకుడు సీహెచ్ దామోదరరావు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలోని ఎర్రముక్కాం ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 28(ఆదివారం)న వే టూ సక్సెస్ సంస్థ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వే టూ సక్సెస్ సంస్థ 8వ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర స్థాయి ఓపెన్ క్విజ్ పోటీలలో పాల్గొనే సభ్యులు ముందుగానే గూగుల్ ఫారం నింపి, ఈనెల 27వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని క్విజ్ కన్వీనర్ బి.మురళి తెలిపారు. ఎన్నో విద్యా సంబంధమైనటువంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి రెండు తెలుగు రాష్ట్రాలలో నిరుద్యోగుల యువతకు, విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న వే టు సక్సెస్ సంస్థకి పలువురు కేంద్ర, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు కొనియాడారు. రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 11,111రూపాయలు, ద్వితీయ బహుమతి 7,777రూపాయలు, తృతీయ బహుమతి 5,555రూపాయలు, చతుర్ద బహుమతి 4,444రూపాయలతో పాటు షీల్డ్స్ కూడా అందజేస్తారని వే టు సక్సెస్ సంస్థ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా బహుమతులను ప్రదానం చేసినటువంటి సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల మరింత సమాచారం కొరకు 8919605849, 8186815051 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. 28వ తేదీ జరిగే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు ముఖ్య, విశిష్ట, గౌరవ అతిథుల సమక్షంలో జరుగుతాయని సంస్థ వ్యవస్థాపకుడు సీహెచ్ దామోదరరావు తెలిపారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## శ్రీముఖలింగం ఆలయం మూసివేత

**జలుమూరు, సెప్టెంబరు 4(వార్త):** ప్రముఖ పుణ్య క్షేత్రం జలుమూరు మండలంలో కొలువైయున్న శ్రీ మధుకేశ్వర స్వామి ఆలయం చంద్రగ్రహణం పర్వదిన సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సోమవారం ఉదయం వరకు మూసి వేయబడుతుంది. అనంతరం సోమవారం సంప్రోక్షణ పూజా కార్యక్రమాలు నిర్వహించి యధావిధిగా పూజలు జరుపుతారని కార్య నిర్వహణ అధికారి వాసు తెలిపారు.



# కేసుపురం హత్య కేసులో 9 మంది అరెస్టు

**మూఢ నమ్మకాలతో ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు**

**కాశీబుగ్గ సీఐ పి సూర్యనారాయణ**



**పలాస, సెప్టెంబరు 4(వార్త):** మూడు నమ్మకాలతో ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని కాశీబుగ్గ సిఐ పి సూర్యనారాయణ స్పష్టం చేశారు. కేశపురం గ్రామానికి చెందిన ఉంగరాములు మంగళవారం రాత్రి చేతబడి చేస్తున్నాడని అనుమానంతో 9 మంది నిందితులు ఉంగరాములను హత్య చేసారని కాశిబుగ్గ సీఐ పి తెలిపారు. గురువారం సాయంత్రం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తప్పుడు సమాచారాలు చేస్తూ ప్రాణాలు తీయడం సరికాదని, ఒకవేళ ఇటువంటి అనుమానాలు కలిగినప్పుడు పోలీసులను ఆశ్రయించాలే తప్ప తమ సొంత నిర్ణయాలు తీసుకొని హత్యలు చేయడం వంటి తప్పుడు నిర్ణయాలు తీసుకొని చట్టాలకు అతీతులు కాకూడదని అన్నారు. ముద్దాయిలు అంబల తులసీదాస్, సరియపల్లి రాజకుమార్, అంబల చంద్రశేఖర్, అంబల భీమారావు, బుడ్డ తేజేశ్వరరావు, బుడ్డ లక్ష్మీకాంత, కోనారి సూర్యనారాయణ, అంబల వెంకటలక్ష్మి, పొందూరు గణపతి రావు (అలియాస్ రెయ్యమ్మ దాసుడు.) వీరిని గురువారం అరెస్టు చేసే పలాస కోర్టుకి పంపించినట్లు కాశీబుగ్గ సిఐపి సూర్యనారాయణ తెలిపారు. ఈయనతోపాటు కాశిబుగ్గ ఎస్సై నరసింహమూర్తి, ఈఎస్ఐ గణపతి



## 23 వ వార్డులో ఫాగింగ్

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 4(వార్త):** పురపాలక సంఘం పరిధిలో కమిషనర్ రమేష్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ ఆధ్వర్యంలో 23వ వార్డులోని వీధులలో మరియు బి సి వసతి గృహములలో దోమలను అరికట్టుటకు ఫాగింగ్ చేపట్టారు.

## నరసన్నపేటలో కల్తీ పెట్రోల్ కలకలం



**నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త):** నరసన్నపేట పాత బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంక్ లో నీరు కలిసిన పెట్రోల్ నింపుతున్నారంటూ వినియోగదారుల ఆందోళన చేశారు. గురువారం సాయంత్రం రెడ్డికి పేట గ్రామానికి యువకులు పెట్రోల్ బంక్ సిబ్బందితో వాగ్వివాదనికి దిగారు. బంకు యజమాని నిర్లక్ష్యపు సమాధానం వల్ల వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన ద్విచక్ర వాహనంలో నీళ్లు కలిసిన పెట్రోల్ నింపారని అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎరువుల కోసం ఎన్నాళ్లీ నిరీక్షణ

**-ఎల్ఎన్ పేట సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం**

**-వ్యవసాయశాఖ తీరుపై అసంతృప్తి**

**-సమావేశానికి పలు శాఖ అధికారులు డుమ్మా**

**ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 4(వార్త):** ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు సంబంధించిన రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ చేయడంలో వ్యవసాయశాఖ అధికారుల తీరు పట్ల పలువురు సభ్యులు తీవ్ర అసంతృప్తి చెందారు. అన్నదాతలకు యూరియ కొరత తప్పడం లేదు.. సరే కదా మండలానికి వచ్చిన యూరియా కూడా రైతులకు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రెడ్డి జ్యోతిలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఒక్కొక్క శాఖల వారిగా వివరిస్తుండగా మండలంలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయ శాఖ వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బొత్తాడసింగి సర్పంచ్ ప్రతినిధి ఈగల చిన్నారావు, కరకవలస సర్పంచ్ జి.యోగేశ్వర రావు, చింతలబడవంజ సర్పంచ్ ఊట సత్యనారాయణతో పాటు పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. కొత్తగూడ, చొర్లంగి, జాడు పేట, గోలుకుప్ప, చింతలబడవంజ, కరకవలస, దబ్బపాడు,ఎంబరాం, గొట్టిపల్లి తదితర గ్రామాల రైతులకు పూర్తిగా యూరియా అందలేదని, రైతులకు అవసర మైన ఎరువులు పూర్తిస్థాయిలో సరఫరా చేయకపోతే పంటలు ఎలా పండిస్తారు అని ఎనిమిది, తొమ్మిది ఎకరాల భూములు ఉన్న రైతులకు ఒక్కొక్క బస్తా ఇస్తున్నారని, సన్న చిన్న కారు రైతులకు పూర్తిగా ఎరువు లేదని... మళ్లీ వస్తే ఇస్తామని బదులివ్వడం ఎంతవరకు సమంజసమని వ్యవసాయశాఖాధికారి సింహాచలం ను పలువురు సభ్యులు ప్రశ్నించారు, నేటి వరకు మండలానికి వచ్చిన ఎరువులు. కూడా అధికారులకు అనుకూలమైన వ్యక్తులకు అందజేసి అర్హులైన రైతులకు మొండి



చేయి చూపారని వారు సమాశంలో నిలదీశారు. రైతులకు ఉన్న భూములను ఈ క్రాప్ చేయడంలో వ్యవసాయాధికారులు ఇష్టానుసారంగా నమోదు చేశారని వారు దుయ్యపడ్డారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి మండల అన్ని శాఖల అధికారులు హాజరుకాకపోవడం ఏంటని ధ్వజమెత్తారు. ఇక నుంచి సమావేశానికి హాజరు కాని అధికారులపై మెమోలు ఇచ్చి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కె.త్రినాధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి రామక్రిష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు కాగాన మన్మధరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఆర్.రామారావు, తహశీల్దార్ జె. ఈశ్వరమ్మ, ఎంఈవో చంద్రమౌళి, ఏపీవో శ్రీదేవి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' చారిత్రాత్మక నిర్ణయం




**పలాస, సెప్టెంబరు 4(వార్త):** కూటమి ప్రభుత్వం ఓ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగంగా రాష్ట్రంలోని ఒక కోటి 63 లక్షల కుటుంబాల ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు క్యాబినెట్ గ్రీన్సిగ్నల్ ఇచ్చిందని టీడీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్రావు హర్షం వ్యక్తం చేశారు. పలాసలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులుతో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇదో సువర్ణఘట్టంగా చెప్పారు. ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో ఎంపిక చేసినటువంటి 2500 ఆస్పత్రుల్లో రూ. 25 లక్షల వరకు ఆరోగ్యబీమా వర్తింపజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో అద్భుతాలు సృష్టిస్తోందని కితాబునిచ్చారు. దేశ చరిత్రలోనే ఒ అద్భుత ఘట్టానికి తెర తీసిందని, ఆర్థిక అసమానతలు లేని ఆరోగ్యకర సమాజం కోసం కృషి చేస్తోందన్నారు. దీంతో బడుగు బలహీన వర్గాలకు మరింత వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు చెప్పారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలను అరికట్టేందుకు క్యాబినెట్ అడగులు వేయడం ఆనందదాయకమన్నారు. ప్రధానంగా వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలకు అడ్డుకట్ట వేసేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు.

# తండ్రిని బెదిరించేందుకు గడ్డి మందు తాగి యువకుడి మృతి



**కొత్తూరు, సెప్టెంబరు 4(వార్త):** మండలంలోని వసప గ్రామానికి చెందిన కలగాటి రవి (వయసు సుమారు 30 ఏళ్లు) మద్యానికి బానిసై, ఎప్పటికప్పుడు సంపాదించిన డబ్బంతా మద్యం కోసం ఖర్చు చేస్తూ కుటుంబ సభ్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో రవికి తండ్రి కలగాటి కాకయ్య డబ్బు వృథా చేస్తున్నాడని హెచ్చరించగా తన తండ్రిని బెదిరించాలని ప్రయత్నంగా రవి బుధవారం పొలంలో పశువుల కోసం తెచ్చిన గడ్డి మందు తాగడంతోతీవ్ర అస్వస్థతకు లోనైన రవిని కుటుంబ సభ్యులు తక్షణమే శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న రవి గురువారం ఉదయం మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి కలగాటి కాకయ్య ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఐదు కేజీలు గంజాయితో ఒకరి అరెస్టు

**పలాస, సెప్టెంబరు 4(వార్త):** ఐదు కేజీల గంజాయి అక్రమంగా కలిగి ఉన్న వజ్రపుకొత్తూరు చెందిన బెహరా కామేశ్వరరావు జి ఆర్ పి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నాలుగో తేదీన ఉదయం ఆర్పీఎఫ్, జి ఆర్ పి ఎఫ్ సంయుక్తంగా తనిఖీల్లో భాగంగా ఒక వ్యక్తి అనుమానస్పదం కనిపించడంతో ఆయన్ని పట్టుకొని తనిఖీ చేయగా ఆయన వద్ద ఐదు కేజీల గంజాయి గల ఒక బ్యాగు లభించింది. బెహరా కామేశ్వరరావు వజ్రప కొత్తూరు మండలం నువ్వుల రేవు గ్రామానికి చెందిన వాడుగా గుర్తించారు. ఈ గంజాయిని ఒరిస్సా ప్రాంతంలో గల మోహన విలేజ్లో గల భాను అనే వ్యక్తి వద్ద కేజీ ?1000 చొప్పున,ఐదు కేజీలకు 5000 రూపాయలు ఇచ్చినట్లు తెలిపాడు. పలాస శిరిడి సాయిబాబా టెంపుల్ ఆవరణలో సాధువులకు మరియు కొంతమంది వ్యక్తులకు పొట్లాల రూపంలో అమ్ముతున్నట్లు నిందితుడు చెప్పాడని తెలిపారు.ఈ అతను వద్దను గంజాయిని స్వాధీనపరుచుకొని, అతని రిమాండ్ కి తరలించినట్లు జి ఆర్ పి పోలీసులు వెల్లడించారు.




# చేపల మార్కెట్ పరిశుభ్రతకు సహకరించండి

**నరసన్నపేట, సెప్టెంబరు 4(వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ చేపల మార్కెట్లో ఇటీవల గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన చేపల మార్కెట్ పరిసరాల అభివృద్ధి పనులను మేజర్ పంచాయతీ సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, ఈవో ద్రాక్షాయిని, వార్డు సభ్యులు బోయిన సతీష్, గనగల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. చేపల మార్కెట్ పరిసరాలలో అపరిశుభ్రతకు త్రోవ లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు చేపల వ్యాపారులు అందరూ కృషి చేయాలని, వ్యర్థాలను బుట్టలలో నిల్వచేసి గ్రామపంచాయతీ చెత్త సేకరించే వాహనాలకు అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు.

యూరియా కొరతపై తీవ్ర నిరసన





## గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురు అరెస్టు

**-16.5 కేజీల గంజాయి స్వాధీనం**

**-కాశీబుగ్గ పట్టణ సీఐ పి.సూర్యనారాయణ**

**పలాస, సెప్టెంబరు 4(వార్త):** పలాస రైల్వే స్టేషన్ సమీపంలో కాశీబుగ్గ పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహిస్తుండగా.. అనుమనాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులతో పాటు ఓ మహిళను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న బ్యాగులను పరిశీలించగా.. 16.5కేజీల గంజాయి స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. గురువారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐ సూర్యనారాయణ తెలిపారు. ఇద్దరు వ్యక్తులతో పాటు ఓ మహిళను అరెస్ట్ చేసి వారి వద్ద రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546